యువ వెలుగు
PRGI: TGTEL/26/A6429
E- Paper, www.yuvavelugu.com
తెలుగు దిన పత్రిక


**ఉపాధి లక్ష్యమే ఉన్నత విద్య పరమార్థం కావాలి**

ప్రతి విశ్వవిద్యాలయంలోనూ ఇంక్యుబేషన్ సెంటర్
స్టార్టప్‌లు, ఆవిష్కరణల కోసం సెంటర్స్ ఏర్పాటు
డిగ్రీతో పాటే నైపుణ్యాల సాధన నూతన ప్రమాణం కావాలి
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
జేఎన్‌టీయూహెచ్‌లో వేడుకగా 'రీచ్-2026' సదస్సు

2 లో


తెలుగు దిన పత్రికలో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను
PRESS
మండలం | నియోజకవర్గం | జిల్లా వారీగా రిపోర్టర్లు కావలెను
9908502602



సంపుటి : 01 సంచిక : 31 | ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : పి. మహేష్ గౌడ్ | ఆదివారం 04-10-2026 | పేజీలు : 4 ధర :- 02/-


# 22-ఏ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు

**నాలా రుసుము చెల్లింపుతో భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం**
**శరవేగంగా ముఖ్యమంత్రి హామీల అమలు, ఉత్తర్వులు జారీ**
**22ఎ సమస్యల పరిష్కారంపై నిరంతరం మానిటరింగ్ చేయాలి**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన**



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ్యవసాయ భూములుగా ఉన్న పట్టా భూములు, అనంతరం నివాస వినియోగంలోకి వచ్చినప్పటికీ నాలా ప్రక్రియ పూర్తికాక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ శనివారం నాడు మెమో జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు మెమో నెంబర్ 48062/ఖూజ/ూ1/2026 ద్వారా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలా ప్రక్రియ పూర్తికాకపోవడం వల్ల రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూమిగానే ఉండి, 22 ఎ, లో ఉన్న నివాస పట్టా భూముల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆయా దరఖాస్తులను రెవెన్యూ రికార్డులు, భూమి హక్కులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నాలా రుసుము మరియు ఇతర ప్రభుత్వ రుసుములను వసూలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు.
ప్రజలు తమ భూముల

మిగతా 2లో



# ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** ఉస్మానియా ఆసుపత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఈ ఆసుపత్రులకు సంబంధించి వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను కూడా మొదలుపెట్టాలని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి గారు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంవో అధికారులతో జరిగిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం, వాటి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయ్యేనాటికి ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులను విధిగా సందర్శించాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో ప్రతి వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో

- మిగతా 2లో..

# ఆయుధాల చోరీ కేసులో సంచలన విషయాలు

**మల్లేష్ ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలు**

**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** సికింద్రాబాద్ మద్రాస్ రెజి మెంట్ ఆయుధాల చోరీ కేసులో మల్లేష్ ద్వారా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10రోజుల పోలీస్ కస్టడీలో కీలక సమాచారాన్ని సేకరించి అధికారులు నేరాంగీకార వాంగ్మూ లాన్ని నమోదు చేశారు. 2009లో ఆర్మీ జవానుగా చేరినప్పటినుంచే ఆయుధాలు, మందు గుండు సామగ్రిపై మల్లేష్ శిక్షణ

⏭ తరువాయి 2లో..

# తెలంగాణలో దసరా సెలవులు ఖరారు

**పాఠశాలలకు 13 రోజులు, కాలేజీలకు 12 రోజులు**

- వివరాలు 2లో





# ఉద్యోగ నియామకాల్లో హైదరాబాద్ దేశంలోనే టాప్!

**సెప్టెంబర్‌లో 9 శాతం వృద్ధి నమోదు చేసిన భాగ్యనగరం**
**ముంబై, ఢిల్లీ నగరాల్లో 6 శాతం మేర తగ్గిన నియామకాలు**
**ఏఐ, మెషీన్ లెర్నింగ్ రంగాల్లో అత్యధికంగా పెరిగిన అవకాశాలు**
**అనుభవజ్ఞులకే కంపెనీల మొగ్గు, ఫ్రెషర్లకు స్వల్ప వృద్ధి**

**హైదరాబాద్, యువ వెలుగు , అక్టోబర్ 3 :** దేశంలోని ఇతర ప్రధాన మెట్రో నగరాల కంటే 'వైట్ కాలర్' (ఆఫీస్) ఉద్యోగ నియామకాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ప్రముఖ జాబ్ పోర్టల్ 'నౌకరి.కామ్' విడుదల చేసిన తాజా 'జాబ్‌స్పీక్' నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈ సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో నియామకాలు 9 శాతం వృద్ధిని సాధించాయి. ఇదే సమయంలో జాతీయస్థాయిలో నియామకాల వృద్ధి కేవలం 2 శాతంగానే నమోదవడం గమ నార్హం. నౌకరి నివేదిక ప్రకారం, హైదరా బాద్ (9%) తర్వాత చెన్నై (6%), బెంగళూరు (4%), కోల్‌కతా (4%) నగరాలు సానుకూల వృద్ధిని కనబరిచాయి. పుణెలో నియా మకాలు స్థిరంగా కొనసాగుతుండగా, దేశ ఆర్థిక రాజధాని ముంబైతో పాటు దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ-ఎన్‌సీఆర్)లో ఉద్యోగ అవకాశాలు 6 శాతం మేర క్షీణించాయి. రంగాల వారీగా విశ్లేషిస్తే,

మిగతా 2లో

# ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన తెలంగాణ మంత్రులు



- డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు
- బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు
- జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం

**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని

⏭ తరువాయి 2లో..

# నా పోటీ హుజూర్‌నగర్ నుంచే .. వదంతులు నమ్మొద్దు



**వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేసిన ఉత్తమ్**
**తుంగతుర్తి నియోజకవర్గానికి మారుతున్నాననే వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి**
**కాళేశ్వరం డిజైన్‌లో లోపాలు ఉంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని వెల్లడి**

**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి

⏭ తరువాయి 2లో..

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

## చివరి నిమిషంలో కీలక నిర్ణయం!

- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు పర్యటనకు కారణాలు వెల్లడించని పార్టీ



**హైదరాబాద్, యువ వెలుగు అక్టోబర్ 3 :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. ఒక రోజు పర్యటన నిమిత్తం రేపు ఆయన రాష్ట్రానికి రావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దానికి గల కారణాలేంటో అధికారికంగా వెల్లడికాలేదు. షెడ్యూల్ ప్రకారం అమిత్ షా నేటి రాత్రి 9 గంటలకు

⏭ తరువాయి 2లో..

# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్‌రావు

**నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు**
**రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు**
**ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా**



**మెదక్ , యువ వెలుగు, అక్టోబర్ 3 :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన

⏭ తరువాయి 2లో..

# అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 3 :** రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్ట లో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు పత్రాలను పలువురు గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్యే తలసాని కి అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులు

- తరువాయి 2లో..

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్, యువ వెలుగు అక్టోబర్ 3 :** వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను కొత్తగా సిద్ధం చేయనున్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ప్రకటించింది. ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరున్న వారు కూడా కొత్తగా సవరించిన ఫారం-18లో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో జజుఊ తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఫారం-18తో అవసరమైన ధృవపత్రాలను సమర్పించవచ్చు.

# సంక్షేమమే లక్ష్యం అభివృద్ధియే సాక్ష్యం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, యువ వెలుగు అక్టోబర్ 3 : అక్టోబర్, 03 :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా శనివారం 277 – మహాదేవపురం డివిజన్ లోని షిరిడి హిల్స్ లో దాదాపు 82.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, బీటీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహదేవపురం డివిజన్లోని షిర్డీ హిల్స్ కాలనీలో సీసీ రోడ్లు, బిటీ రోడ్లు, పార్కుల అభివృద్ధికి, డివైడర్ల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను అభివృద్ధిలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి త్రాగునీటి



సరఫరా, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మహదేవపురం డివిజన్ లోని అన్ని కాలనీలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో. కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి బాలకిషన్, సలహాదారులు పీవీఆర్ యశస్వి, మధుసూదన్, ఉపాధ్యక్షులు బ్రహ్మ రెడ్డి, వేణుగోపాల్ చారి, రాజేష్, సభ్యులు శివ, రవి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట, యువ వెలుగు అక్టోబర్ 3 :** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట, శంకర కంటి హాస్పటల్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో,సంకినేని కమలమ్మ రామారావు గార్ల జ్ఞాపకార్థం,ఎస్.కె.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అక్టోబర్ 4, 2026 (ఆదివారం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంగతుర్తి నందు నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు గారు, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ సాయిబాబా గారు తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలు చూడబడును అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడును కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. వైద్య శిబిరం సమయం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చూడబడును.డి. సాయి కుమార్ 7036259911 సంప్రదించాలని కోరారు.

# తెలంగాణలో దసరా సెలవులు ఖరారు.. పాఠశాలలకు 13 రోజులు, కాలేజీలకు 12 రోజులు

**పాఠశాలలకు అక్టోబర్ 10 నుంచి 22 వరకు మొత్తం 13 రోజుల సెలవులు**

**జూనియర్ కాలేజీలకు అక్టోబర్ 10 నుంచి 21 వరకు 12 రోజుల పాటు సెలవులు**

**అక్టోబర్ 23న స్కూళ్లు, 22న కాలేజీలు తిరిగి పునఃప్రారంభం**

**సెలవులకు ముందు రోజే ముగియనున్న సమ్మేటివ్-1 పరీక్షలు**



**హైదరాబాద్, యువ వెలుగు అక్టోబర్ 3 :** తెలంగాణలోని విద్యార్థులకు దసరా పండుగ సెలవులను రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వేర్వేరుగా సెలవుల తేదీలను శనివారం ప్రకటించింది. ఈసారి పాఠశాలలకు 13 రోజుల పాటు, ఇంటర్మీడియట్ కళాశాలలకు 12 రోజుల పాటు దసరా సెలవులు రానున్నాయి.

విద్యాశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు 13 రోజుల పాటు సెలవులు ఉంటాయి. సెలవుల అనంతరం అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి తెరుచుకుంటాయి.

ఇక జూనియర్ కళాశాలల (ఇంటర్మీడియట్) విద్యార్థులకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు మొత్తం 12 రోజులు సెలవులు ప్రకటించారు. వీరికి అక్టోబర్ 22న తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (సా-1) పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు అక్టోబర్ 9వ తేదీతో ముగియనున్నాయి. అదే రోజున జరగాల్సిన 9వ తరగతి ఇంగ్లీష్ పరీక్ష సమయాన్ని అధికారులు మార్చారు. ఈ పరీక్ష ఉదయం 9:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు జరుగుతుందని విద్యాశాఖ స్పష్టం చేసింది. పరీక్షలు ముగిసిన మరుసటి రోజు నుంచే విద్యార్థులకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి.

# 22-ఏ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, కాలపరిమితిలో ప్రక్రియ పూర్తి చేయాలని అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వానికి అమలు పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి తమ సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ఉపశమనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. శనివారం నాడు రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి గారు మాట్లాడుతూ 22ఎ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందని ఆ బాధ్యతను అధికారులు సరైన విధంగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆదేశించారు. గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జి.ఓ 118 మరియు జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశాం. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాం.

# రేవంత్ రెడ్డి కుటుంబం వ్యాపారాలు పెరిగినయి

**తప్పని నిరూపిస్తే మరోసారి ప్రెస్‌మీట్ పెట్ట**

**కేటీఆర్ హోటల్ గురించి అఫిడవిట్‌లో పెట్టారు**

**బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కీలక వ్యాఖ్యలు**

**హైదారాబాద్, యువ వెలుగు అక్టోబర్ 3 :** మా దగ్గరున్న వివరాలన్నీ మీకు పోస్ట్ ద్వారా మీమీ కార్యాలయాలకు పంపిస్తం.. కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకత్వానికి దమ్ముంటే రేవంత్ మెడికోవర్ అంశంపై విచారణ చేపట్టాలని బీఆర్ ఎస్ మన్నెక్రిశాంక్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మెడికోవర్ ఆస్పత్రుల మీద, మ్యాక్స్‌పియన్ ఫార్మా మీద కార్పోరేట్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్న మైండ్ వాల్డ్ కన్‌స్ట్రక్చన్స్ మీద విచారణ చేపట్టండి.. అంటే రెండున్నరేళ్ళలో రేవంత్ రెడ్డి కుటుంబం వ్యాపారాలు పెరిగినయి. ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వం వచ్చాక షోరూంలు, కారు షోరూంలు హెల్త్ ఆస్పత్రులు, స్కూల్స్ తో దండపాళ్యం బ్యాచ్ దోచుకుంటున్నది కాబట్టి... వాస్తవానికి ఇవాళ క్వశ్చన్ చేసేటప్పుడు అందరు అన్నరు.. ఇప్పటికే రెండు సార్లు జైలుకు పంపించిర్రు. మొన్న ఇంటి తలుపులు బద్దలు కొట్టారు. చిన్నపాపను కూడా బెదిరించారు. రేవంత్ రెడ్డి చేయాల్సివన్నీ చేసేశాడు.. ఇంకేం చేస్తడు.. మా అంటే ఇక భౌతిక దాడో.. ఎన్‌కౌంటరో చేపిస్తడన్నారు. మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్, శోదా కన్‌స్ట్రక్షన్స్, స్వచ్ బయో, టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్



సిస్టమ్స్ స్కాంల మీద రేవంత్ రెడ్డి సోదరులు, కుటుంబసభ్యులు రూ.50 వేల కోట్ల స్కాంలు చేశారు. వీటి అన్ని ఆధారాలను కాపీలతో ఈడీకి, మల్లికార్జున ఖర్గేకు, ప్రధాని కార్యాలయానికి, రాష్ట్రపతి కార్యాలయానికి, ప్రతిపక్ష నాయకులకు అందరికీ పంపిస్తానన్నారు మన్నె క్రిశాంక్. మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్‌లో ఎందుకు దుంప శిరీష డైరెక్టర్‌గా ఉన్నారు..? నేను చెప్పినవి తప్పు అని నిరూపిస్తే మరోసారి ప్రెస్‌మీట్ పెట్టనని.. రేవంత్ రెడ్డి కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చెప్తా.. వీటిపై విచారణకు రేవంత్ రెడ్డి సిద్ధమా? అని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు.కేటీఆర్ హోటల్ అని కొందరు కాంగ్రెస్ నేతలు, వాళ్ల పెయిడ్ బ్యాచ్ పంపించి వీడియోలు చేస్తున్నరని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిప్పి కొడితే అది కిరాయి బంగ్లా.. అందులో హోటల్ నడిపిస్తున్నారు. వీళ్లేదైతే హోటల్ అంటున్నరో 2009లోనే కేటీఆర్ హోటల్ గురించి అఫిడవిట్‌లో పెట్టారు..కానీ దాన్ని ఒక పెద్ద భూతద్దం పెట్టి హరీశ్ రావు ఎన్నికల అఫిడవిట్‌ను, కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్‌ను చూపెట్టి ఇగో చూడండి.. రాష్ట్రమంతా కూడా ఇంత ఆస్తులు.. ఏమున్నది కేసీఆర్ పొలం లేదా కేటీఆర్ ఒక కిరాయి బంగ్లాలో నడిపిస్తున్న హోటల్.. లేదా హరీశ్ రావుకున్న పొలం, ఏమైనా భూములు గంతేనన్నారు. రేవంత్ రెడ్డి మూడేళ్లలో ఒక్క ప్రభుత్వ హాస్పిటల్, ఒక ప్రభుత్వ పాఠశాల కూడా నిర్మించలేదన్నారు మన్నె క్రిశాంక్.. పోనీ విద్యాశాఖ మంత్రిగా నువ్వేమైనా చేసినవా అంటే ప్రభుత్వ పాఠశాలలను, గురుకుల పాఠశాలలను రేవంత్ రెడ్డి పట్టించుకుంటలేరు.. కొంపల్లిలో రేవంత్ రెడ్డి అమ్మాయికి చెందిన నిర్మాణం అవుతున్న స్కూల్ బిల్డింగ్ ఇది. దానికి సంబంధించిన ల్యాండ్ డాక్యుమెంట్స్ ఉన్నాయి.. సర్వే నంబర్ 87. అనుముల నిమిషా రెడ్డి రిప్రజెంటెడ్ బై సూరం అనిల్ కుమార్ రెడ్డి అని పెట్టారు. ఎవరీ సూరం అనిల్ కుమార్ రెడ్డి.. రేవంత్ రెడ్డి మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడేందుకు వచ్చినప్పుడు మనవడిని కూడా ఎత్తుకొచ్చిందు కదా.. ఆయననే ఇందులో మొదటి ఫొటో సూరం అనిల్ కుమార్ రెడ్డి, రిప్రజంటేటివ్ ఆఫ్ నిమిషా రెడ్డి అని ఉన్నదన్నారు.ఇంతకీ రేవంత్ రెడ్డి కూతురుతో ఇన్ని వ్యాపారాలు చేస్తున్న ఎంజెల్ ఇన్వెస్టర్ దుంప శిరీష ఎవరు అని ప్రశ్నించారు. దుంప శిరీష మాక్సిపియన్ ఫార్మాలో రేవంత్ రెడ్డి అల్లుడితో ఉంటరు. మెడికోవర్ ఆస్పత్రిలో ఉంటరు.. నిమిషారెడ్డితో ఇందులో కూడా పార్ట్‌నర్‌గా ఉంటరని ప్రశ్నించారు.

# ఉపాధి లక్ష్యమే ఉన్నత విద్య పరమార్థం కావాలి

**హైదారాబాద్, యువ వెలుగు అక్టోబర్ 3 :** తరగతి గదికి, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విద్యా సంస్థలకు పిలుపునిచ్చారు. విద్యా వ్యవస్థ యువతలో ఆలోచనా శక్తిని పెంపొందించడమే కాకుండా, వారిలో నైపుణ్యాలను అందించేలా వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపేలా సిద్ధం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) ఆధ్వర్యంలో శనివారం కుకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన 'రీచ్--2026' (రిసెర్చ్, ఎడ్యుకేషన్ అండ్ అడ్వాన్స్‌మెంట్) సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తరగతి గది నుంచి భవిష్యత్ కెరీర్ వైపు, విద్య నుంచి నైపుణ్యాల వైపు, పరిశోధన నుంచి పారిశ్రామిక రంగానికి నిరంతర అనుసంధానం ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మన విద్యా వ్యవస్థ కేవలం డిగ్రీ సర్టిఫికెట్లు అందించే విధానం నుంచి, విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు అందించే దిశగా మారాలన్నారు. కోర్సు పూర్తయిన వెంటనే విద్యార్థి ఉద్యోగానికి అర్హత సాధించాలని, పట్టా చేతికి వచ్చే సమయానికే ఆ స్థాయి సన్నద్ధత ఉండాలని పునరుద్ఘాటించారు. విద్యార్థులు, పరిశోధకులు తమ ఆలోచనలను స్టార్టప్‌లుగా, నూతన ఉత్పత్తులుగా మలచడానికి వీలుగా ప్రతి విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. కరికులమ్ రూపకల్పన, ల్యాబ్‌ల నిర్వహణ, ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్ట్‌లు, పరిశోధనల్లో పరిశ్రమలు భాగస్వామ్యమవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఒక చేతిలో డిగ్రీ.. మరో చేతిలో నైపుణ్యం" ఉండటమే మన నూతన ప్రామాణికం కావాలన్నారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో 65 ప్రభుత్వ ఐటీఐలను రోబోటిక్స్, ఆటోమేషన్, ఇండస్ట్రీ 4.0 వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలుగా (ఏటీసీ) తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా సరికొత్త విద్యా, నైపుణ్య వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ ఏ2047' లక్ష్యంతో ఉన్నత విద్యను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దడం, పరిశోధనల్లో ప్రతిభను పెంచడం, ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, టీజీసీహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ విసి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ఉస్మానియా వర్సిటీ విసి ప్రొఫెసర్ ఎం. కుమార్, ప్రొఫెసర్ పురుషోత్తంలతో పాటు వివిధ వర్సిటీల ఉపకులపతులు, 60కి పైగా ఉన్నత విద్యాసంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# దేశంలోనే టాప్!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) విభాగాల్లో అత్యధికంగా 20 శాతం వృద్ధి నమోదైంది. పండుగల సీజన్ డిమాండ్, ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ నేపథ్యంలో ఆటోమొబైల్ రంగం 11 శాతం వృద్ధిని సాధించింది. అయితే, ఐటీ-సాఫ్ట్‌వేర్ (-4%), ఫార్మా (-4%), హాస్పిటాలిటీ (-11%), విద్యా రంగం (-18%) వంటి కీలక రంగాల్లో నియామకాలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుత నియామకాల్లో కంపెనీలు అనుభవజ్ఞులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. 13-16 ఏళ్ల మధ్య అనుభవం ఉన్నవారికి డిమాండ్ 7 శాతం పెరగ్గా, ఫ్రెషర్ల నియామకాలు కేవలం ఒక శాతం మాత్రమే వృద్ధి చెందాయి. ఇక 4-7 ఏళ్ల అనుభవం ఉన్న మిడ్-లెవల్ విభాగంలో నియమకాలు 2 శాతం మేర క్షీణించాయి.

# ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన తెలంగాణ మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం ఉదయం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో ఆయన పర్య టిస్తారని.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్య క్రమాల్లో పాల్గొంటారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. హోంమంత్రి పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లాల యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే పర్యటన రద్దుకు గల కారణం మాత్రం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఢిల్లీలో

# అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇంటింటికీ వెళ్లి గ్రాడ్యుయేట్ లను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపైనా సమావేశంలో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు కె రామకృష్ణారావు గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ గారితో పాటు సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నా పోటీ హుజూర్‌నగర్ నుంచే .. వదంతులు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.

# ఆయుధాల చోరీ కేసులో సంచలన విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

పొందాడు. మిలటరీ కంటోన్మెంట్లలోని ఆయుధాగారాల బాధ్యతలు నిర్వహించడంతో ఆయుధాల గురించి పూర్తిగా అవగాహన ఉందని మల్లేష్ వివరించాడు. ఆయుధాల పట్ల అన్ని విషయాలను తెలుసుకుంటూ వాటి వాడకం పట్ల అప్పటినుంచే అవగాహన పెంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలోనే ఆయుధాలు చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను అమ్మి డబ్బు సంపాదించుకోవాలని అనుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రో హశక్తులకు అమ్మేందుకు పథకం రచించాడు. ఆర్థిక ఇబ్బందులను తొలగించుకునే ప్రయత్నం లోనే ఆయుధాల చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడు. 2026 జూలైలో మద్రాస్ రెజిమెం ట్లో పలుమార్లు రెక్కీ నిర్వహించినట్లు మల్లేష్ నేరాన్ని అంగీకరించాడు. సహచరులు శేషు, వినోద్, ప్రవీణ్ లు మల్లేష్కు సహకరించడం తోనే ఆయుధాలను చోరీ చేసినట్లు అధికారులు గుర్తించారు. చోరీ పాల్పడిన నాటికి ముందు వారంరోజుల క్రితమే సీసీ కెమెరాలను నిర్వీర్యం చేసినట్లు ఒప్పుకున్నాడు. సీసీ కెమె రాలపై ఫోమ్చల్లి దృశ్యాలు రికార్డు కాకుండాచేసినట్లు తెలిపాడు.

# రోడ్డుపనులు కావు.. పరేషాన్ తప్పదు

## ఖానాపూర్‌లో ట్రాఫిక్ కష్టాలు
## నాయకులకు కనిపించని తిప్పలు

**ఖానాపూర్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** ఖానాపూర్ పట్టణంలో చేపట్టిన రహదారి విస్తరణ పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ వాసులు ప్రతినిత్యం ట్రాఫిక్ సమస్యతో తిప్పలు పడుతున్నారు. పట్టణంలో ఏళ్లుగా కొనసాగుతున్న ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకూ తీవ్రమవుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ పరిసరాలు, కాలనీల మెయిన్ రోడ్లపై వాహనాల రద్దీ పెరగడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

**బస్టాండ్ మలుపు వద్ద రోజు ఇదే తంతు**

బస్టాండ్ మూలమలుపు వద్ద ఆర్టీసీ బస్సులు ఒకేసారి రాకపోకలు సాగించే సమయంలో తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఒక బస్సు బస్టాండ్ లోకి వెళ్లే సమయంలో మరో బస్సు రావడం, అదే సమయంలో బస్టాండ్ లోపల నుంచి నిర్మల్ వైపు బస్సు బయటకు రావడంతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. దీనికి తోడు బస్టాండ్ పరిసరాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయడంతో సమస్య మరింత జటిలమవుతోందని వాపోతున్నారు.

**అంగడి రోజు గోస..**

ప్రతి బుధవారం, ఆదివారం జరిగే అంగడి సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోందని స్థానికులు తెలిపారు. అంగడికి వచ్చే వ్యాపారులకు, కొనుగోళ్లకు వచ్చే ప్రజలకు, వాహనాల డ్రైవర్ల పరిస్థితి చెప్పనలవి కాదు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పట్టణానికి తరలి రావడంతో ప్రధాన రహదారులు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ పెరుగుతోంది. కొన్నిసార్లు వాహనాలు నెమ్మదిగా కదలడంతో అత్యవసర పనులపై వెళ్లేవారు సైతం ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు వాపోయారు.

**రోడ్లపైనే ఆటోలు..**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన రహదారులపైనే ఆటోలను నిలిపి స్టాండ్లుగా వినియోగిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఆటోలు వరుసగా నిలిపివేయడంతో రహదారి వెడల్పు తగ్గి ఎదురెదురుగా వచ్చే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునే, దించుకునే సమయంలో ఆటోలను రోడ్డు మధ్యలో నిలపడంతో వెనుక వచ్చే వాహనాలు నిలిచిపోతున్నాయని పలువురు వాహనదారులు తెలిపారు.







**అడ్డగోలు పార్కింగ్...**

ప్రధాన రహదారుల వెంట వ్యాపారులు, వినియోగదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేయడం కూడా ట్రాఫిక్ సమస్యకు కారణమవుతోందని స్థానికులు పేర్కొన్నారు. రహదారుల ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో రాకపోకలకు స్థలం తగ్గిపోతోందని, అంగడి రోజుల్లో పాదచారులు సైతం రోడ్లపైనే నడవాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

**పశువుల బెడద, దుమ్ము ధూళి...**

రహదారులపై దుమ్ము, ధూళి పేరుకుపోవడంతో వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము ఎగిసి పాదచారులు, వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తోందని వ్యాపారులు వాపోయారు. మరోవైపు కుక్కలు, పందులు, ఆవులు రోడ్లపై విచ్చలవిడిగా సంచరించడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**నాయకులకు కనిపించడం లేదా...**

పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే ఈ ప్రాంత నాయకులకు కనిపించడం లేదా అని పలువురు పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పనులను పూర్తి చేయాలని పలుమార్లు పట్టణవాసులు నిరసనలు సైతం చేశారు. ఇంత జరుగుతున్న పనుల జాప్యంపై ఏ ఒక్క నాయకుడు నోరు విప్పడం లేదు. పాలకపక్షం పట్టించుకోకపోగా ప్రతిపక్షం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని పట్టణవాసులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి...**

ట్రాఫిక్ రద్దీ కారణంగా అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలిగే అవకాశం ఉందని పట్టణవాసులు పేర్కొన్నారు. బస్టాండ్ వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆటోలకు ప్రత్యేక స్టాండ్లు కేటాయించడం, ప్రధాన రహదారులపై పార్కింగ్ ను నియంత్రించడం, అంగడి రోజుల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, రహదారులపై ఆక్రమణలను తొలగించడం, రోడ్లపై సంచరిస్తున్న పశువులను నియంత్రించడం వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొండాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

**దండేపల్లి, యువ వెలుగు, అక్టోబర్, 03:** దండేపల్లి మండలంలోని గూడెం సెక్టార్ కొండాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం 9వ రాష్ట్రీయ పోషణ్ మాసం సందర్భంగా పిల్లల్లో అభివృద్ధి లోపాలను గుర్తించేందుకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 0 నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మైలురాళ్లను సిబ్బంది నమోదు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత మాట్లాడుతూ పిల్లల్లో ఎదుగుదలలో లోపాలను ప్రారంభంలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. లోపాలు ఉన్నట్లు గుర్తించిన పిల్లలకు తదుపరి చికిత్స కోసం నిపుణులైన వైద్యులకు, ఆసుపత్రులకు ఉచితంగా రిఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇప్ప రవలి సురేందర్, ఏఎన్ఎం రాజమణి, హెల్త్ అసిస్టెంట్ రమణ, ఆశా కార్యకర్త సుమలత, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, సరిత, శ్యామల, సువర్ణ, విజయ, ప్రసన్నకుమారి, ఆయా స్రవంతి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం
# జిల్లా కలెక్టర్ రాజార్షి షా

## వైజాపూర్‌లో ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరం



**ఆదిలాబాద్, యువ వెలుగు, అక్టోబర్, 03:** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండలం వైజాపూర్ గ్రామంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించిందనీ, నిపుణులైన వైద్యుల బృందం రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిరుపేదలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని, ఆరోగ్య శిబిరాలను సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.

అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యతతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన వైజాపూర్ మెడికల్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కోటే, డీఎంహెచ్ఓ సాధన, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, స్థానిక సర్పంచ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాధం తలకెక్కి హిందూ ఆలయాలపై దాడులు

## ▸▸ హిందూవాహిని జిల్లా సంయోజక్ సాయికుమార్



**దిలుసుఖ్ నగరు, యువ వెలుగు, అక్టోబర్, 03 :** మతోన్మాధం తలకెక్కడం మూలంగానే హిందూ ఆలయాలపై ఇతర మతాల మూర్ఖులు దాడులకు పాల్పడుతున్నారని హిందువాహిని జిల్లా సంయోజక్ ఉయ్యంకార్ సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూవాహిని సంపర్క ఆయం జిల్లా కోకన్వీనరుగా పెర్క నీరజ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం నియామక పత్రాన్ని అందించిన సాయికుమార్ అనంతరం మాట్లాడుతూ, హైద్రాబాదు దిలుసుఖ్ నగరులో సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన ముస్లీంవ్యక్తి చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి హిందూ ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూధార్మిక వ్యవస్థలపై దాడులకు పాల్పడటాన్ని హిందూవాహిని ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించబోదని హెచ్చరించారు. అనంతరం నీరజ్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన హిందూవాహిని నేతల్కు ధన్యవాదములు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కొరకు తనవంతు పని చేస్తానని స్పష్టం చేశారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

## -చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం: సర్పంచ్ రాజేందర్




**జైనూర్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** జైనూర్ మండలంలోని పవర్‌గూడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. సర్పంచ్ తొడసం రాజేందర్ చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారుల ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఎం. కిషోర్, అంగన్వాడీ టీచర్ చక్రవర్తి, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తి పెంపునకు జైనూర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంట్

## - నాలుగు మండలాల జట్లకు అవకాశం
## - వ్యసనాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

**జైనూర్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** యువతను క్రీడల వైపు ప్రోత్సహించి వారిలో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, స్నేహ భావం, ఐక్యతను పెంపొందించేందుకు జైనూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జైనూర్ సిఐ రమేష్ తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ డిఎస్పి సూచనలతో ఈ క్రీడా పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12,13,14 తేదీల్లో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్లో జైనూర్, సిర్పూర్ యు,లింగాపూర్, కెరమెరి మండలాలకు చెందిన క్రీడాకారులు,జట్లు పాల్గొనవచ్చని తెలిపారు. గ్రామీణ యువతలో క్రీడల పై ఆసక్తిని పెంచడంతో పాటు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు మరియు ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండేల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సిఐ వివరించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ జట్ల వివరాలను జైనూర్ సర్కిల్ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో నమోదు చేసుకోవాలని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ్కెరమెరి : 9381409293 జైనూర్ : 8712527856 సిర్పూర్ యు: 8712528285 లింగాపూర్ : 8074211610






# ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**కుత్బుల్లాపూర్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి భౌరంపేట్ లక్ష్మీ నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా నాలుగు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా, మాజీ కౌన్సిలర్ మురళీ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని, గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పాటు దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.విద్యుత్ ఏఈ ప్రసూన, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, కాలనీ వాసులు తిరుపతి రెడ్డి, దిలీప్, సూరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ,దసరా పండుగల ఏర్పాట్లపై డీసీ శైలజతో కాంగ్రెస్ నేతల భేటీ

## పీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్‌లలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని వినతి

**మేడిపల్లి, యువ వెలుగు, అక్టోబర్, 03 :** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా పీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్ల డివిజన్‌లలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.శైలజను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్‌సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు గౌడ్‌లు డీసీ శైలజతో సమావేశమై బతుకమ్మ ఉత్సవాలకు అవసరమైన లైటింగ్,సౌండ్ సిస్టమ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే మేడిపల్లిలోని హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించే రావణాసుర దహన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు,భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు,మౌలిక సదుపాయాల అంశాలపై కూడా చర్చించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ శైలజ, బతుకమ్మ మరియు దసరా పండుగల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బీమ్‌రెడ్డి నవీన్‌రెడ్డి,ఎంపల్లా అనంతరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జలేందర్‌రెడ్డి,హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ గడ్డం రామ్‌రెడ్డి, నాయకులు పప్పుల అంజి రెడ్డి, పాశం బుచ్చి యాదవ్, బొడిగె కృష్ణగౌడ్, వీరమల్ల సత్యనారాయణ, అలువాల దేవేందర్ గౌడ్, బండారి రవీందర్, యాసారం మహేష్, తవిటి ప్రశాంత్, చింతల నర్సింహారెడ్డి,రాజా రాజు, మనుబోలు రాజశేఖర్‌రెడ్డి,జంగా రెడ్డి,రాజ్‌కుమార్ గౌడ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఘనపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో సేవా సంకల్ప అభియాన్




**కొల్చారం, యువ వెలుగు , అక్టోబర్, 03 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొల్చారం మండలం చిన్న ఘనపూర్, కిష్టాపూర్ గ్రామలలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ కొల్చారం మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పటోళ్ల మల్లిక హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ మేళా ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్య తదితర సేవలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు కీలకంగా పనిచేస్తున్నాయని వివరించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషణ పై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ సాదుల స్వప్న ఉషయ్య, ఉప సర్పంచ్ చందపురం నిర్మల శేఖర్, బూత్ అధ్యక్షులు మహేష్, గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి రవి కాంత్ , యువ నాయకులు నరేష్, నాగరాజు, రమేష్, రంజిత్, మధు, అరుణ్, సాయి కృష్ణ, వేణు, రాజేష్, బీరప్ప పాల్గొన్నారు.

# ముమ్మరంగా నాకాబంది తనిఖీలు



**మంచిర్యాల, యువ వెలుగు, అక్టోబర్, 03:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాలలో నేరాల నియంత్రణకు నాకాబంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. పట్టణంలోని మార్కెట్, వాణిజ్య సంస్థలు, లాడ్జీలు, బ్యాంకులు, గోల్డ్ షాపుల వద్ద పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బ్యాంకులు, బంగారు దుకాణాలను లక్ష్యంగా చేసుకుని జరిగే చోరీలు, దోపిడీలను అరికట్టేందుకు నిఘా పెంచినట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ లేని, సరిగా కనిపించని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉండటంతో సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేశామని తెలిపారు. ఈ తనిఖీల్లో పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్లో ఆధునిక సాంకేతికతతో క్యాన్సర్ చికిత్స




**నిజామాబాద్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** యశోద హాస్పిటల్లోని క్యాన్సర్ విభాగం రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర క్యాన్సర్ చికిత్సను అందిస్తోంది. ఆధునిక వైద్య పరీక్షల ద్వారా వ్యాధి పరిస్థితిని అంచనా వేసి, ప్రతి రోగికి తగిన చికిత్సా ప్రణాళికను రూపొందిస్తున్నారు. క్లిష్టమైన క్యాన్సర్ కేసుల్లో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు కలిసి రోగి పరిస్థితిని సమీక్షించి, తగిన చికిత్సా విధానాన్ని నిర్ణయిస్తారు. కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, CAR-T సెల్ థెరపీ వంటి ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా వైద్య బృందం నిర్వహిస్తుంది. రోగుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని డే-కేర్ కీమోథెరపీ సేవలను కూడా అందిస్తున్నామన్నారు. అవసరాన్ని బట్టి రోబోటిక్ సర్జరీ, ఎవూజుజ వంటి ఆధునిక చికిత్సా విధానాలను సైతం అందుబాటులో ఉంచారు. వైద్య సాంకేతికతతో పాటు నిపుణులైన వైద్యుల సమన్వయంతో క్యాన్సర్ రోగులకు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించేందుకు యశోద హాస్పిటల్ కృషి చేస్తోంది.

# వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**కొల్చారం, యువ వెలుగు, అక్టోబర్, 03 :** మండల పరిధిలోని వరిగుంతం గ్రామ పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం, తునికి శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సీనియర్ సైంటిస్ట్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రవి కుమార్ మాట్లాడుతూ వరిలో ఉల్లి కోడు, ఆకు ముడత పురుగు ఉధృత్తి గమనించడం జరిగింది అన్నారు. ఉల్లి కోడు ఆశించిన పొలంలో మొక్కలు సిల్వర్ షఉట్ (గొట్టం వలె మారుట) ఆకుల తొడిమలు గొట్టంలాగా, ఉల్లిపాయ ఆకులా లేదా తెల్లటి వెండి రంగులో (సిల్వర్ షఉట్ ) గా మారతాయని ఇది ఉల్లికోడు ప్రధాన గుర్తింపు లక్షణం అన్నారు .ఉల్లికోడు ఆశించిన పిలకలలో సాధారణం వలె గింజలతో కూడిన కంకులు రావు.పిలకల ఎదుగుదల మందగింపు,మొక్కల ఎదుగుదల నిలిచిపోయి, పిలకలు సరిగ్గా కట్టలేవు అని సూచించారు. మొక్కల ఎదుగుదల నిలిచిపోయి, పిలకలు సరిగ్గా కట్టలేవు. ఆకులు ముడుచు కోవడం, ఆకులు వడిపోయి లేదా ముడుచుకుపోయినట్లు కనిపిస్తాయి.ఆకు ముడత ఆశించిన మొక్కల యొక్క ఆకులను పోగులతో చుట్టుకొని ఆకును గీకి తింటాయి దాని ఫలితంగా ఆకుల పైన తెల్ల చారలు ఏర్పడతాయి. తద్వారా కిరణజన్య సంయోగ క్రియ జరగక మొక్క ఎదుగుదల తగ్గుతుంది అన్నారు. దీని నివారణకు కార్బోసుల్ఫాన్ 25% ఇ. సి. 300 - 400 మిల్లీ లీటర్ మరియు క్లోరాంత్రా నిలిప్రోల్ 60 -80 మిల్లీ లీటర్ ఎకరానికి పిచికారీ చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పి. ఏ. సి. యస్ చైర్మన్ ప్రభాకర్, పి. ఏ. సి. యస్ మాజీ చైర్మన్ నర్సిములు, వైస్ చెర్మన్ గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారి అమృత్, శ్రీనివాస్, నర్సిములు, బాలయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గ్రాడ్యుయేట్లు తమ ఓటుతో సమాధానం చెప్పాలి: ఇప్ప పృథ్వి రెడ్డి



**జనగామ జిల్లా, యువ వెలుగు, అక్టోబర్, 03:** అర్హత కలిగిన పట్టబద్రులు వెంటనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి పిలుపునిచ్చారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని,నిరుద్యోగ భృతి అందిస్తామని నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిరుద్యోగ యువత భవిష్యత్తుకు,పట్టభద్రుల ఆకాంక్షలకు సంబంధించిన ప్రజా తీర్పు అని,తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం పట్టభద్రులకు ఉందని,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ముందుగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం అత్యంత ముఖ్యమని,అర్హత కలిగిన పట్టభద్రులు చివరి తేదీ నవంబర్ 6 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# బీడీ కార్మికుల పొట్టగొడుతు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్



**యజమానియంపై చర్యలు తీసుకోవాలి**

**చర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు**

**జిల్లా లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌కు వినతి పత్రం అందజేత**

**నిజామాబాద్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** బీడీ కార్మికుల పొట్టగొడుతు పదిరూపాయలు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్ యజమానియం పై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యారని, జిల్లా లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని!తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ మరియు రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లిరాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి కన్వీనర్ అన్వేష్ రెడీ, వి ప్రభాకర్ లు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ పరిశ్రమగా పేరుంది ఈ పరిశ్రమలో ప్రధానంగా మహిళా బీడీ కార్మికుల ఎక్కువగా పని చేస్తా ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు కరీంనగర్ మెదక్ నిర్మల్ అదిలాబాద్, మహబూబ్ నగర్‌లలో ప్రధానంగా ఈ పరిశ్రమ ఉంది. లక్షల్లో బీడీల రోలింగ్ చేస్తూ జీవిస్తున్న కార్మికులు ఉండగా, ఇట్టి కార్మికులపై వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు. సుమారుగా ఈ పరిశ్రమ 7 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఇలాంటి బీడీ పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయి. యజమానియాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి దర్శిస్తూ నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు హార్దికంగా అనేక రకాలుగా కార్మికుల ముక్కు పిండి మరియు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ముఖ్యంగా దేశాయి బ్రదర్స్ యజమాన్యం నిసిగ్గుగా కార్మికుల తో వెట్టి చాకిరి చేపిస్తూనే జలగల్లాగా వారి నుండి వెయ్యి బీడీలకు ?10 చొప్పున అదనంగా తీసుకుంటూ శ్రమతోపిడిని చేస్తున్నారు. అలాగే తినుబండరాలు అనేకంగా బీడీ కార్మికులు వంటగదు వారిని శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం ముత్తేన్న, ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, ఉపాధ్యక్షులు వి సత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలను కోల్పోయిన కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి

## లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత



**యాదాద్రి (బీబీనగర్), యువ వెలుగు, అక్టోబర్, 03 :** బడి రైలు ప్రమా దంలో సుమారు 400 గొర్రెలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన గొర్రెల కాపరి కుటుంబానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక చేయూత అందించారు.

బీబీనగర్ మండలంలోని కొండమడుగు మెట్టు పరిధిలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో బాలబోయిన కిష్టయ్య యాదవ్ కుటుంబానికి సుమారు రూ.50 లక్షల విలువైన గొర్రెలు మృతి చందడం జరిగింది. ప్రమాద విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన నివాసంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తీవ్రంగా నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకునేందుకు గొల్లకురుమలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, గండు బిక్షపతి, కొత్తపల్లి జంగయ్య, జాల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఓబీసీ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రంగా శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ శ్రీ రంగా శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా బలోపేతంలో భాగంగా శనివారం చింతల్ డివిజన్ అధ్యక్షులు రాజేష్‌చారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓబీసీ మోర్చా కమిటీని మరింత బలోపేతం చేయడం, బీసీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల తరపున పోరాటాలు నిర్వహించడం, ఓబీసీ సమాజానికి అందాల్సిన హక్కులు మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో. ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ గౌడ్. డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు నర్సింగ్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీల అమలుకు 17వ రోజు రిలే దీక్ష



**అల్వాల్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ అల్వాల్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పి. ముత్యాలు, గోపు లక్ష్మణ్ దీక్షలో కూర్చున్నారు. పటోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, డోలి సుధీర్, సుకుమార్, మల్లేష్, సంగమేశ్వర్, మురళి, రామయ్య, నగేష్, రవి తదితరులు సంఘీభావం తెలిపారు.

# బాహ్య మూల్యాంకనం ప్రారంభం



**దండేపల్లి, యువ వెలుగు, అక్టోబర్, 03:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న విధానంలో భాగంగా దండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థుల సమగ్ర మూల్యాంకనం-1 జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనం శనివారం ప్రారంభమైంది. విద్యార్థుల ప్రతిభను నిష్పాక్షికంగా అంచనా వేసేందుకు ఆయా పాఠశాల విద్యార్థుల జవాబు పత్రాలను వేరొక పాఠశాల ఉపాధ్యాయులచే మూల్యాంకనం చేయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మూల్యాంకన ప్రక్రియను మండల విద్యాధికారి మంత్రి రాజు, కోర్సు ఇంచార్జ్ సంగర్స్ రాజేశ్వర్ రావు పరిశీలించారు. పరీక్షా పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్ట్రాంగ్ టీచర్ అప్పల మనోహర్, సీఆర్‌పీ గరిగే నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బడి తెరవరు.. చదువులు సాగవు..!

## 11.10 గంటలైనా తెరవని పాఠశాల తలుపులు

## ఇళ్లకు వెళ్లిన గిరిజన విద్యార్థులు

**తిర్యాణి, యువ వెలుగు, అక్టోబర్, 03:** బడి సమయం దాటినా తాళం తీయకపోతే విద్యార్థులు ఏం చేయాలి? మండలంలోని పాతగూడ టి డబ్ల్యూ టి ఎస్ పాఠశాలలో శుక్రవారం ఇదే పరిస్థితి నెలకొంది. ఉదయం 11.10 గంటలైనా పాఠశాల తలుపులు తెరుచుకోకపోవడంతో గిరిజన విద్యార్థులు చేసేదేమీ లేక ఇళ్లకు తిరిగి వెళ్లిపోయారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరుకాకపోవడమే ఇందుకు కారణమని గ్రామస్థులు ఆరోపించారు. కొలంగూడ, తాలపేట, కుంటగూడలోని పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఉపాధ్యాయుల హాజరు ఇష్టారాజ్యంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతున్న తీరుపై ఎం ఈ ఓ వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# రోడ్డుపై చెట్లు తొలగింపు



**తిర్యాణి, యువ వెలుగు, అక్టోబర్, 03 :** మండలంలోని మందగూడ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుపై చెట్లు పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామస్తుల సమాచారంతో సుంగాపూర్ సర్పంచ్ టేకం సురేష్, మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్ వెంటనే స్పందించి చెట్లను తొలగించారు. దీంతో రాకపోకలు సజావుగా సాగాయి.

# గిరిజన తండాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..!

## తిరుపతి నాయక్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి

**హుస్నాబాద్, యువ వెలుగు, అక్టోబర్, 03 :** బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన గుగులోతు తిరుపతి నాయక్ శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, తండాల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**Editor P. Mahesh Goud,** Rachakonda printer's & publication's, Sri balaji printing press, H.No:-5-2-396, Venkateshwara colony, saheb nagar, Rangareddy, 500070
PRGI: TGTEL /26/A6429 office address : #5-4-183, Twin city towers complex, Abids, Hyd-500001, TG. yuvavelugu@gmail.com. Contact number : **9908 502 602**